09-06-2025
సోమవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 252 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## కాంగ్రెస్‌లో అలకలు బుజ్జగింపుల పర్వం

- కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం
- నిరాశకు లోనైన కాంగ్రెస్ సీనియర్లు
- నేతల అసంతృప్తిని చల్లార్చేందుకు బుజ్జగింపు ప్రక్రియ
- అలిగిన వారిని బుజ్జగించే పనిలో కాంగ్రెస్ నాయకులు

**జయభేరి, హైదరాబాద్ :**

ఎప్పుడెప్పుడా అని అందరూ ఎదురు చూసిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ జరిగిపోయింది. మంత్రివర్గ విస్తరణలో స్థానం దక్కుతుందని భావించిన చాలామంది నేతలకు మంత్రివర్గ విస్తరణలో స్థానం దక్కలేదు. రాష్ట్ర మంత్రులుగా నేడు ముగ్గురు శాసనసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్ భవన్‌లో వివేక్ వెంకట స్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి చేత మంత్రులుగా ప్రమాణం చేయించారు.

**కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం**

రాజ్ భవన్ చారిత్రక దర్బార్ హాల్ లో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి Dr జితేందర్, MIM శాసన సభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, పలువురు పార్లమెంటు, శాసనసభ్యులు వీరి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

**నిరాశకు లోనైన కాంగ్రెస్ సీనియర్లు**

కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురూ మొదటి సారి శాసనసభకు ఎన్నికైన వారే కావటం విశేషం. అయితే ఎంతో మంది సీనియర్లు ఈసారి జరుగుతున్న మంత్రివర్గ విస్తరణలో తమకు స్థానం దక్కుతుందని భావించారు. అయితే వారికి కాకుండా మొదటిసారి శాసనసభకు ఎన్నికైన వారికి అవకాశం కల్పించడం వారందరికీ ఆగ్రహాన్ని తెప్పించింది.

## మహిళలపై వ్యాఖ్యలు.. కఠిన చర్యలు తీసుకుంటాం

**అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. ఈ వ్యాఖ్యల ఉదంతంపై తాజాగా చంద్రబాబు స్పందించారు. రాజధాని అమరావతి, ఆ ప్రాంత మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఎటువంటి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అత్యం కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా ముసుగులో ఓ వికృత పోకడగా అభివర్ణించారు.**



**జయభేరి, అమరావతి :**

ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి, స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనదని చంద్రబాబు చెప్పారు. అదే మన సంప్రదాయమని గుర్తు చేశారు. మహిళలను గౌరవించుకోవడమే మన భారతీయ జీవన విధానమని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తామని చెప్పారు. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని చంద్రబాబు అన్నారు. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత

...మిగతాది 2 లో

## తొక్కిసలాటతో మాకు సంబంధం లేదు

- సీఎం సిద్ధరామయ్య సంచలన వ్యాఖ్యలు

**జయభేరి, బెంగళూరు :**



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(RCB) టైటిల్ గెలుచుకున్న సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో తీవ్ర విషాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు అభిమానులు వేల సంఖ్యలో స్టేడియం వద్దకు తరలివచ్చారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగి 11 మంది మరణించారు. మరికొంత మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. మృతుల కుటుంబాలకు తొలుత రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య. కానీ ప్రతిపక్షాల ఒత్తిడి కారణంగా ఆ పరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచుతూ ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్నారు. అటు ఆర్సీబీ సంస్థ సైతం మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇక తాజాగా తొక్కిసలాట ఘటనపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు ఆహ్వానించిందని అందుకే ఆ విజయోత్సవ ర్యాలీకి వెళ్లానని అన్నారు. అంతకుమించి అక్కడ ఏం

...మిగతాది 2 లో



## 2026 ఎన్నికల్లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం


**జయభేరి, న్యూఢిల్లీ జూన్ 7:**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బెంగాల్ లోనూ ఎన్డీఏ కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో విజయం సాధించామని వచ్చే ఏడాది తమిళనాడు టార్గెట్ అని అన్నారు. జూన్ 8న అమిత్ షా తమిళనాడులోని మధురైలో పర్యటించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నేతలతో ఏర్పాటు చేసిన 'కార్యకర్త సమ్మేళన్'లో కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీజేపీ తమను ఓడించలేదని డీఎంకే అధినేత స్టాలిన్ భ్రమలో ఉన్నారని.. ఆయన్ను ప్రజలే ఇంటికి పంపుతారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ

...మిగతాది 2 లో

## కాళేశ్వరం ప్రాజెక్టు విమర్శలపై హరీష్ కౌంటర్

**మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని, అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం తమకు అలవాటు లేదన్నారు.**



**జయభేరి, హైదరాబాద్ :**


కాళేశ్వరంపై ప్రభుత్వం చేస్తున్న విమర్శలకు పిన్ టు పిన్.. కౌంటర్ ఇచ్చారు మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కాళేశ్వరంపై క్లారిటీగా వివరించారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణకు జీవధార లాంటిదన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదన్నారు. కాళేశ్వరం అంటే.. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు అన్నారు. 203 కిలో మీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 240 టీఎంసీల నీటి వినియోగం ఇవన్నీ కాళేశ్వరంలో భాగమన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నాయని, 2 పిల్లర్లు కుంగితే, ప్రాజెక్ట్ మొత్తం కుంగినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు హరీష్.

...మిగతాది 2 లో

## దేశంలో కరోనా పంజా..!

### ...6వేల మార్క్‌ని దాటిన యాక్టివ్ కేసులు..!

**జయభేరి, హైదరాబాద్ :**



దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6వేల మార్క్‌ని దాటింది. గత 24గంటల్లో ఆరుగురు కరోనాతో ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 1950 కేసులున్నాయి. గత 24 గంటల్లో 144 కేసులు పెరిగాయి. ఆ తర్వాత గుజరాత్ రెండోస్థానంలో ఉన్నది. ఈ రాష్ట్రంలో 822 కేసులు ఉండగా.. ఢిల్లీలో 686, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఉత్తరప్రదేశ్‌లో 219, తమిళనాడులో 194, రాజస్థాన్‌లో 132, హర్యానాలో 102 కరోనా కేసులు గుర్తించారు. 24 గంటల్లో కేరళలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఒకరు 51 సంవత్సరాల వయసు ఉండగా.. మరొకరికి 64, మూడో వ్యక్తికి 92 సంవత్సరాలు. ఈ ముగ్గురు ఇప్పటికే పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే, కర్నాటకలోనూ ఇద్దరు కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయారు.

వీరికి సైతం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని.. తమిళనాడులో 42 ఏళ్ల వ్యక్తి కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం.. గత 48 గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు దాటాయి. ఓ వైపు కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సౌకర్యాల స్థాయి సంసిద్ధతను తనిఖీ చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నది. ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించేందుకు అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత్‌లో 6,133 యాక్టివ్ కోవిడ్ కేసులు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా కేసులు తేలికపాటివి లక్షణాలు ఉన్నాయని.. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటే సరిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 65 మరణాలు సంభవించాయి.

## చేప ప్రసాదం కోసం భారీగా తరలివచ్చిన జనం



**జయభేరి, హైదరాబాద్ :**

మృగశిర కార్తెను పురస్కరించుకొని ఆస్తమా బాధితులకు చేప ప్రసాదం పంపిణీ జరుగుతోంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీని ప్రారంభించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

...మిగతాది 2 లో

## ప్రజలకథే నా ఆత్మకథ



2 లో

- ప్రముఖ నాయకుడు బండారు దత్తాత్రేయ

**జయభేరి, హైదరాబాద్ :**

కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించే వారు ప్రముఖ నాయకుడు బండారు దత్తాత్రేయ జీవనశైలిని చూసి ఎంతో నేర్చుకోవలసి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బండారు దత్తాత్రేయ నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని గుర్తుచేశారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ లో అలకలు..

మంత్రివర్గంలో చోటు లభించక చాలామంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

**నేతల అసంతృప్తిని చల్లార్చేందుకు బుజ్జగింపు ప్రక్రియ**

ముఖ్యంగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు,మల్ రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి నేతలు తీవ్ర అసహనానికి గురైనట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీలో మంత్రివర్గ విస్తరణ తర్వాత మంత్రి పదవులు దక్కని నేతల అసంతృప్తిని చల్లార్చేందుకు బుజ్జగింపు ప్రక్రియ మొదలు పెట్టింది కాంగ్రెస్ అధినాయకత్వం.

**రంగంలోకి దిగిన మీనాక్షి నటరాజన్**

ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు వంటి నేతలతో చర్చలు జరిపే ప్రయత్నాలు చేస్తున్నారు. మీనాక్షి నటరాజన్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు, జూబ్లీహిల్స్ లోని సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లి సముదాయించినట్లు తెలుస్తోంది.

**అలిగిన వారిని బుజ్జగించే పనిలో కాంగ్రెస్ నాయకులు**

కేవలం సామాజిక సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని ఈ ఎంపిక జరిగినట్లు వారు వివరించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత బేగంపేటలోని ప్రేమ సాగర్ ఇంటికి వెళ్లినట్టు సమాచారం. ఇక మరోవైపు మల్ రెడ్డి రంగారెడ్డితో కూడా ఫోన్లో మాట్లాడి బుజ్జగించిన దృష్ట్యా ఆయన ప్రెస్ మీట్ వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోను మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేయనున్నట్టు సమాచారం. ఏదేమైనప్పటికీ మంత్రి పదవి వస్తుందని ఆశించి భంగపడి అలిగిన వారిని, బుజ్జగించే పనిలో కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం బిజీగా ఉన్నారు.

## మహిళలపై వ్యాఖ్యలు..

ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టమైందని పేర్కొన్నారు. రాజధాని గురించి, ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. రాజకీయ, మీడియా ముసుగులో జరుగుతున్న ఇటువంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. తన సొంత మీడియా ఛానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరమని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత విధ్వంస ప్రభుత్వంపై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశపూరకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించారని అన్నారు. మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుందని చెప్పారు.

## తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

ఏఐడీఎంకే కూటమి ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఈ ఏడాది ఢిల్లీలో విజయం సాధించామని అలాగే వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్ లో కాషాయం జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు" 'కార్యకర్త సమ్మేళన్'కు ముందు తమిళనాడులోని బీజేపీ నేతలతో అమిత్ షా కీలక సమావేశం నిర్వహించారు. అంతేకాక మధురైలోని మీనాక్షి ఆలయంలో అమిత్‌షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధురైలో నిర్వహించిన కార్యకర్త సమ్మేళన్ కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్టాలిన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు బీజేపీ కార్యకర్తలు కంకణం కట్టుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ శ్రేణులకు అమిత్ షా పిలుపునిచ్చారు.

ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని నెరవేర్చారో చెప్పాలని సీఎం స్టాలిన్ పై ప్రశ్నలు సంధించారు. గత పదేళ్లలో తమిళనాడుకు.. మోదీ ప్రభుత్వం రూ.6.80 లక్షల కోట్లు ఇచ్చిందనీ.. అయినా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని సీఎం స్టాలిన్ అడుగుతున్నారని మండిపడ్డారు.ఈ మేరకు 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

## చేప ప్రసాదం కోసం

స్వయంగా చేప ప్రసాదం స్వీకరించారు. సోమవారం ఉదయం 9గంటల వరకు చేప ప్రసాదం పంపిణీ కొనసాగనుంది. చేప ప్రసాదం కోసం వచ్చే వారి కోసం ఈసారి 42 క్యూలైన్లను ఏర్పాటు చేశారు. పంపిణీ కోసం ఫిషరీస్ శాఖ లక్ష చేపలను సిద్ధంగా ఉంచింది. బత్తిని కుటుంబ సభ్యులు పంపిణీ చేసే చేప ప్రసాదం స్వీకరించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీగా తరలివచ్చారు. ఆస్తమా, ఉబ్బసం, దగ్గు, దమ్ము లాంటి శ్వాసకోశ వ్యాధులు ఉన్న వారికి ఈ చేప ప్రసాదాన్ని ఇస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా చేప ప్రసాదం అందిస్తూ.. లక్షలాది మంది రోగులకు జబ్బు నయం చేసిన బత్తిని సోదరులకు కేంద్రం గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు మంత్రి పొన్నం. హర్యానా గవర్నర్ దత్తాత్రేయ కూడా చేప ప్రసాదం పంపిణీని పరిశీలించారు. బత్తిని సోదరుల కుటుంబ సభ్యులంతా 48గంటల పాటు చేప ప్రసాదం పంపిణీలో పాల్గొంటున్నారు. చేప ప్రసాదం కోసం వచ్చేవారి కోసం ఆర్టీసీ 140 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. చేప ప్రసాదం కోసం వచ్చి.. క్యూలైన్‌లో మెదక్ జిల్లాకు చెందిన ఓ వృద్ధుడు చనిపోయాడు.

## తొక్కిసలాటతో సంబంధం లేదు

జరుగుతుందో తమకు తెలియదని.. అంతమంది అభిమానులు వస్తారని.. తొక్కిసలాట జరుగుతుందని తమకు సమాచారం లేదని అన్నారు. ఈ ఘటనతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని బుకాయించారు. "కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు సెక్రటరీ, మెంబర్స్ నా వద్దకు వచ్చి విజయోత్సవ ర్యాలీకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి స్థానంలో వారి ఆహ్వానాన్ని మన్నించి నేను వెళ్లాను. గవర్నర్ కూడా ఈ కార్యక్రమానికి వస్తున్నారని క్రికెట్ బోర్డు సభ్యులు తెలిపారు. అందుకే వెళ్లాను. అయితే వాళ్లు నన్ను స్టేడియంకు మాత్రం ఆహ్వానించలేదు" అని సీఎం సిద్ధరామయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ కార్యక్రమానికి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు రాష్ట్రంలోని అనేకమంది వీఐపీలను పిలిచింది. దీంతో పోలీసులు అంతా సెపరేట్ అయిపోయి వాళ్లకు బందోబస్తు నిర్వహించారు. ఈ క్రమంలో సాధారణ అభిమానుల మధ్య పోలీసులు లేరు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో 11 మంది మృతిచెందారు. మరో 47 మంది గాయపడ్డారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు విమర్శలపై హరీష్

**8 ఏళ్లలో కనీసం అనుమతులు తేలేదు..**

2007లో ప్రాణహిత చేవేళ్లకు శంకుస్థాపన చేసి.. నాలుగేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్న కాంగ్రెస్.. 8 ఏళ్లలో కనీసం ప్రాజెక్ట్‌కు అనుమతులు తేలేదని విమర్శించారు హరీష్‌రావు. కాళేశ్వరంతో అనేక చెరువులు, చెక్ డ్యాంలు నింపామన్నారు. కాళేశ్వరం నీళ్లతోనే తెలంగాణలో సాగు పెరిగిందని చెప్పారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని టీవీ9తో చెప్పారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. ఏడాదికి 10 టీఎంసీలకు మించి వాడుకోలేదని, 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను పక్కన పెట్టి..లక్ష కోట్లు వృధా చేసి కాళేశ్వరం కట్టారని విమర్శించారు. ఇదిలా ఉండగా, మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని, అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం తమకు అలవాటు లేదన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం మానుకోవాలన్నారు హరీష్‌రావు. కాళేశ్వరంతో తెలంగాణకు మేలు జరిగిందని బీఆర్ఎస్ అంటుంటే.. కాళేశ్వరంతో ఉపయోగమే లేదని, పైగా ప్రాణహితచేవేళ్ల కట్టకుండా నష్టం చేశారని కాంగ్రెస్ అంటోంది. మొత్తానికి కాళేశ్వరం మంటలు ఇప్పట్లో చల్లారేలా లేవు. కాళేశ్వరం కమిషన్ ముందు హరీశ్, కేసీఆర్ విచారణకు హాజరైన తర్వాత.. ఇంకేం జరుగుతుందోనని ఉత్కంఠగా మారింది.

# 7,000లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ లతో స్టార్‌లింక్

**ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ భారత్ లో ఇంటర్నెట్ సేవలను అందించడానికి అవసరమైన లైసెన్స్ పొందింది. స్పేస్‌ఎక్స్ ద్వారా అందించే శాటిలైట్ ఇంటర్నెట్, భారతదేశంలో శాటిలైట్ కమ్యూనికేషన్ (సాట్‌కామ్) సేవలను అందించడానికి భారత ప్రభుత్వం నుండి ఆమోదం పొందింది.**




స్టార్‌లింక్‌కు భారతదేశ టెలికమ్యూనికేషన్స్ విభాగం నుండి గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ లైసెన్స్ లభించింది. ఇప్పటి వరకు ఇలాంటి లైసెన్స్ యూటెల్‌సాట్ వన్‌వెబ్ , జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్ కు మాత్రమే ఉన్నాయి.స్టార్ లింగ్ ఈ లైసెన్స్ పొందిన మూడవ సంస్థ2025 మే 7న DoT స్టార్‌లింక్‌కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ అయింది. భద్రతా నిబంధనలను, డేటా సెక్యూరిటీ, జాతీయ భద్రతా మార్గదర్శకాలను పాటించేందుకు స్టార్‌లింక్ హామీ ఇచ్చింది. మరికొన్ని షరతులను పూర్తి చేయడంతో పాటు ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ నుండి అదనపు అనుమతులు స్టార్ లింక్ పొందాల్సి ఉంటుంది. 2025 మార్చిలో, స్టార్‌లింక్ భా రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్ తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యాలు స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను పంపిణీ చేయడానికి నగర, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ కవరేజ్‌ను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. జియో, ఎయిర్‌టెల్ తమ రిటైల్ స్టోర్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా స్టార్‌లింక్ సేవలను అందిస్తాయి, వీరి మార్కెట్ వాటా కలిపి భారత టెలికాం మార్కెట్‌లో 70 శాతం కంటే ఎక్కువ.స్టార్‌లింక్ సుమారు 7,000లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్‌లను ఉపయోగిస్తుంది. అధికవేగం, తక్కువ లేటెన్సీ బ్రాడ్‌బ్యాండ్‌ను అందిస్తుంది. సాంప్రదాయ జియోస్టేషనరీ శాటిలైట్‌లకు భిన్నంగా, LEO శాటిలైట్‌లు 550 కి.మీ ఎత్తులో ఉంటాయి, లేటెన్సీని తగ్గిస్తాయి, స్ట్రీమింగ్, గేమింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్ వంటి వాటికి ఈ ఇంటర్నెట్ బాగా ఉపయోగకరం. ఇది పూర్తి వైర్ లెస్. సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ అందుబాటులో ఉండని గ్రామాలకు ఉపయోగపడుతుంది. స్టార్‌లింక్ కిట్ కొంటెనే ఇంటర్నెట్ కనెక్షన్ పెట్టించుకోగలరు. ఇందులో శాటిలైట్ డిష్, వైఫై రూటర్, కేబుల్స్, పవర్ సప్లై ఉంటాయి. ఈ కిట్ 30 నుంచి యాభై వేల వరకూ ఉంటుంది. నెలావారీ ఇంటర్నెట్ చార్జీలు కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వైర్లు లేకుండా చిన్న శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందుతాయి. మరో ఏడాదిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది దేశంలో స్టార్ లింక్ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన ట్రయల్ స్పెక్ట్రమ్‌ను దరఖాస్తు చేసిన 15 నుంచి 20 రోజుల్లోగా మంజూరు చేస్తామని టెలికాం శాఖ తెలిపింది. స్టార్ లింక్ ఇప్పటికే 125 దేశాల్లో సేవలను అందిస్తోంది. ప్రస్తుతం దేశంలో చాలావరకు సంప్రదాయ ఇంటర్నెట్ సేవలు వైర్ లెస్ లేదా ఫైబర్ కేబుల్స్ ఆధారంగా అందుతున్నాయి. ఇవి భూమికి సుదూరంగా భూ స్థిర కక్ష్యలో ఉండే ఉపగ్రహాలపై ఆధారపడి ఉన్నాయి. స్టార్ లింక్ సంస్థ తక్కువ ఎత్తులో ఉండే కక్ష్యలో ఉండే ఉపగ్రహాల ద్వారా ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. ప్రస్తుతం స్టార్‌లింక్‌కు చెందిన 6వేల శాటిలైట్లు భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తున్నాయి. స్టార్‌లింక్ అందించే ఇంటర్నెట్ వేగంకూడా ఎక్కువగా ఉండనుంది. ప్రారంభంలో స్టార్‌లింక్ ఇంటర్నెట్ వేగం 100200 MBPS వరకు ఉంటుందని, భవిష్యత్తులో ఇది 600700 GBPS బ్యాండ్ విడ్‌త్‌తో అత్యధిక వేగాన్ని అందిస్తుందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

> **వైర్లు లేకుండా చిన్న శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందుతాయి. మరో ఏడాదిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది దేశంలో స్టార్ లింక్ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన ట్రయల్ స్పెక్ట్రమ్‌ను దరఖాస్తు చేసిన 15 నుంచి 20 రోజుల్లోగా మంజూరు చేస్తామని టెలికాం శాఖ తెలిపింది.**

## ప్రజలకథే నా ఆత్మకథ

హైదరాబాద్ శిల్పకళా వేదికలో అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ "ప్రజలకథే నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. "హైదరాబాద్ గౌలిగూడ గల్లీ నుంచి హర్యానా గవర్నర్ వరకు సుదీర్ఘమైన ప్రయాణంలో దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులను అనుభవించారు. వారు ప్రజలతో సంబంధాలను ఏనాడూ కోల్పోలేదు. నాకు వారితో 40 సంవత్సరాల అనుబంధం ఉంది. దత్తాత్రేయ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దత్తాత్రేయని గౌరవించని నాయకులు తెలంగాణలో ఎవరూ లేరు. దత్తాత్రేయ స్ఫూర్తి మా ప్రభుత్వ నిర్ణయాల్లో ఉంటుంది. రాజకీయంగా భిన్న మార్గంలో ప్రయాణం చేస్తున్నప్పటికీ వ్యక్తిగత సంబంధాల విషయంలో దాచిపెట్టాలన్న ప్రయత్నం చేయడం లేదు. దత్తాత్రేయని చూసి ఎంతో నేర్చుకోవాలి. ప్రజలతో సంబంధాలు కలిగి ఉండటంలో దత్తాత్రేయగారు అజాతశత్రువు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి జాతీయ రాజకీయాల్లో పదవుల్లో ఉన్నా లేకున్నా వారి గౌరవం ఎప్పుడూ తగ్గలేదు. అలాగే దత్తాత్రేయని కూడా అదే తీరుగా గౌరవిస్తారు. బీజేపీ నాయకుడిగా కన్నా దత్తాత్రేయని ఒక మర్యాద కలిగిన నాయకుడిగా అందరూ ఆయనను గౌరవిస్తారు. జంట నగరాల ప్రజలకు ఏ బాధ ఉన్న వినడానికి ఇద్దరు నాయకుల పేర్లు వినిపిస్తాయి. ఖైరతాబాద్ పి. జనార్ధన్ రెడ్డి, బండారు దత్తాత్రేయ. జంట నగరాల నాయకులు ఈ నేతలను గమనించాలి. దత్తాత్రేయతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితోనూ సన్నిహిత సంబంధాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా కిషన్ రెడ్డిని అప్పుడప్పుడు ప్రశ్నిస్తూనే వారితో ఉన్న సాన్నిహిత్యంతో తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిష్ణు దేవ్ వర్మ, సయ్యద్ అబ్దుల్ నజీర్, కంభంపాటి హరిబాబు, ఎన్. ఇంద్రసేనారెడ్డి, శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మరెందరో ప్రముఖులు పాల్గొన్నారు.




ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చినాబ్ బ్రిడ్జి నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు ఓ తెలుగు మహిళా ఇంజనీర్ ఆవిడే డా.జి .మాధవీలత. ఉధమ్‌పూర్‌శ్రీనగర్‌బారాముల్లా రైల్వే లింక్ (USBRL)లో భాగంగా ఉన్న చినాబ్ వంతెన రెండు ఎత్తైన కొండల నడుమ విల్లు ఆకారంతో అత్యంత ఎత్తున ఇనుముతో నిర్మించిన ఇంజనీరింగ్ అద్భుతం చినాబ్ వంతెన.

21 ఏళ్ల పాటు సాగిన ఈ రైల్వే వంతెన నిర్మాణంలో హిమాలయ ప్రాంతంలోని సంక్లిష్ట భౌగోళిక పరిస్థితులను అధిగమించడంలో తెలుగు మహిళ ఇంజనీర్ పాత్ర, నైపుణ్యం కీలకంగా ఉంది. 2005 నుంచి 2022 వరకు 17 సంవత్సరాల పాటు మాధవి లత చినాబ్ ప్రాజెక్టులో నార్తర్న్ రైల్వే కాంట్రాక్టర్ అఫ్‌కాన్స్‌తో కలిసి పనిచేశారు. జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా సేవలందించారు.

**ప్రాజెక్టు నిర్మాణం కీలక పాత్ర**

ప్రాజెక్టు నిర్మాణ సమయంలో స్థిరమైన డిజైన్ లేకుండా, మాధవీలత బృందం డిజైన్‌అస్‌యుగో విధానాన్ని అవలంబించింది. పగుళ్ల రాళ్లు, దాచిన కుహరాలు, అనూహ్య భౌగోళిక పరిస్థితులను ఎదుర్కొంటూ రియల్‌టైమ్‌లో డిజైన్‌లను సవరించారు. సీస్మిక్ జోన్‌లో ఉన్న చినాబ్ వంతెన 120 సంవత్సరాల పాటు ఉండేలా, గంటకు 260 కిలో మీటర్ల వేగంతో వచ్చే గాలులు, భూకంపాలను తట్టుకునేలా నిర్మితం కావడంలో స్లోప్ స్టెబిలిటీ, రాక్ యాంకర్స్, ఫౌండేషన్ డిజైన్‌లలో ఆమె సలహాలు అమలు చేయడం జరిగింది.

**ఎవరీ మాధవి లత ?**

ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, JNTU నుంచి B.Tech, NIT వరంగల్ నుంచి M.Tech (గోల్డ్ మెడల్), IIT మద్రాస్ నుంచి Ph.D (2000) పూర్తి చేశారు. 2003 నుంచి IIScలో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టెనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ STEAMలో చోటు దక్కించుకున్నారు.

ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (IISc)లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. IIScలో మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.


**చినాబ్ వంతెన**

చినాబ్ బ్రిడ్జి కాశ్మీర్ లోయలో సంవత్సరం పొడవునా రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది, శ్రీనగర్‌జమ్మూ హైవే ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. సరిహద్దు ప్రాంతాలకు సైనిక లాజిస్టిక్స్‌ను వేగవంతం చేస్తుంది. 359 మీటర్ల ఎత్తుతో (ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎక్కువ), 1.3 కిలోమీటర్ల పొడవుతో, రూ. 1,486 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ వంతెన భారత రైల్వేల చరిత్రలో కీలక ముందడుగు..ఇంజనీరింగ్ అద్భుతం మాధవి లత 17 ఏళ్ల అంకితభావం, సాంకేతిక నైపుణ్యం ఈ ఇంజనీరింగ్ అద్భుతాన్ని సాకారం చేసింది. మహిళలు STEMలో నాయకత్వం వహించడానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# ప్రజల కథే నా ఆత్మకథ కార్యక్రమములో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, జూన్ 08 :**

బండారు దత్తాత్రేయ ప్రజల కథే నా ఆత్మకథ కార్యక్రమము హైదరాబాద్ శిల్పారామాములో జరిగిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమములో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులునెల్లి శ్రీవర్ధన్ రెడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రయకు శ్రీవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భముగా శ్రీవర్ధన్ రెడ్డి దత్తాత్రేయ గురించి మాట్లాడుతూ.. బండారు దత్తాత్రేయ ప్రజల మనిషి అని రాజకీయాలలో ఉన్నత విలువలను పాటిస్తూ సిద్ధాంతం కోసం నిలబడ నాయకుడు ఒక సామాన్య పేద కుటుంభం నుండి వచ్చి సికింద్రాబాదు పార్లమెంటు సభ్యుడిగా గా కేంద్ర మంత్రిగా హర్యాన గవర్నర్ గా ఉన్నత స్థాయి కి ఎదిగిన నిరంతరం ప్రజల మనిషిగా ఉన్నారు .వ్యక్తిగతముగా నాకు కూడా చాల ఆత్మీయులు వారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నపుడే నేను మొదటి సారి టీచర్ ఎమ్మెల్సీగా పోటీచేశాను అని నాకు రాజకీయాలలో వారి ఆదరణ ఆశీర్వాదం నిరంతరంగా లభిస్తుంది అన్నారు .ఈ కార్యక్రమము కోసం వారే వ్యక్తి గతముగా ఆహ్వానించటం వారి గొప్ప వ్యక్తిత్వనికి నిదర్శనం .రాజకీయాలకు వచ్చే వాళ్ళు దత్తన్న జీవితాన్ని ఆదర్శం గా తీసుకుని ముందుకు పోవాలని శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో పార్టీలలకు అతీతముగా అనేక మంది పాల్గొని దత్తాత్రేయకు అభినందలు తెలిపారు .ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా మాజీ రాష్ట్రపతి, మాజీ ఉపరాష్ట్రపతి , సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,పార్టీలకతీతంగా పలువురు నాయకులు హాజరయ్యారు. అలాగే షాద్ నగర్ నియోజక వర్గం బిజెపి నాయకులు ,ప్యాట అశోక్ ,మురళి తదితరులు పాల్గొన్నారు.





## మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు

**జయభేరి, దేవరకొండ :**

పార్టీ సీనియర్ నేత, బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు సుంకె తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## స్నానానికి వెళ్లి గల్లంతయి మృతి చెందిన కుటుంబాలకు పరిమర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**జయభేరి, భూపాలపల్లి :**

మేడిగడ్డ బ్యారేజ్ గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతైన అంబటిపల్లి గ్రామానికి చెందిన నాలుగురు యువకులు, కొర్లకుంట, స్తంభం పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గోదావరిలో నిన్న సాయంత్రం స్థానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతు అయి మృతి చెందిన పట్టి వెంకటస్వామి యొక్క ఇద్దరు కుమారులు పట్టి మధుసూదన్, పట్టి శివ మనోజ్, తోకరి రాజు కుమారుడు తొగరి రక్షిత్, కర్నాల సమ్మయ్య కుమారుడు కర్నాల సాగర్, కొర్లకుంట గ్రామానికి చెందిన పండు రాహుల్ యువకులు గోదావరి స్నానానికి వచ్చి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదివారం రాత్రి వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మృతి చెందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వము నుండి లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా అందిస్తామని తెలిపారు.

# లక్షల్లో వసూళ్లు..

## అటువైపు చూడని అధికారుల కళ్లు..?

- టౌన్ ప్లానింగ్ లో టిఎస్ బిపాస్ చట్టాలు ఇక్కడ పనిచేయవు..!?
- చర్లపల్లి ప్రధాన రహదారి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం
- టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు
- టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు చూస్తే దిమ్మ తిరిగి పోవాల్సిందే..!?

**జయభేరి, కాప్రా, మార్చి 09 :**



కాప్రా సర్కిల్లో అనుమతులు లేకున్నా.. తమకు నచ్చినట్టుగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నరు. అక్రమ నిర్మాణాలు చేపట్టడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..? ఇక వివరాల్లోకి వెళితే కాప్రా సర్కిల్ పరిధిలో చర్లపల్లి, ఫేస్ 4, రైల్వే స్టేషన్ మెయిన్ రోడ్డు మీద ఎలాంటి అనుమతులు లేకుండా ఆయినా సరే అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయి.

ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు అనేక చట్టాలను తీసుకొస్తున్న అవి మాకు ఏమీ వర్తించవు అన్నట్టుగానే ప్రస్తుత మునిసిపల్ లోని కొంతమంది మాజీ నాయకుల అండ చూసుకొని అందిన కాడికి దండుకోవడమే పనిగా పెట్టుకుని వ్యవహరిస్తున్న తీరును చూస్తే ఔరా అనిపిస్తోంది... ఇక అసలు వివరాల్లోకెళ్తే.. కాప్రా సర్కిల్లో అనుమతులు లేకున్నా.. తమకు నచ్చినట్టుగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నరు. అక్రమ నిర్మాణాలు చేపట్టడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..? ఇక వివరాల్లోకి వెళితే కాప్రా సర్కిల్ పరిధిలో చర్లపల్లి, ఫేస్ 4, రైల్వే స్టేషన్ మెయిన్ రోడ్డు మీద ఎలాంటి అనుమతులు లేకుండా ఆయినా సరే అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయి.

1) కాప్రా సర్కిల్ 1, చర్లపల్లి రైల్వే స్టేషన్ రోడ్డు, సర్వే నెంబర్ 190 ప్లాట్ నెంబర్ 24, పునీతు రామ్, సన్ ఆఫ్ మోతీ రామ్, 277 sq. Yds స్థలంలో భవనం నిర్మాణానికి వన్ స్టిల్ పార్కింగ్ + 2 రెసిడెన్షియల్ నిర్మాణం. 2) కాప్రా సర్కిల్ 1, చర్లపల్లి రైల్వే స్టేషన్ రోడ్డు, సర్వే నెంబర్ 190 ప్లాట్ నెంబర్ 25, సెంచ ముఖేష్ చౌదరి, సన్ ఆఫ్ మూలరాం చౌదరి, 277 sq. Yds స్థలంలో భవనం నిర్మాణానికి వన్ స్టిల్ పార్కింగ్ + 2 రెసిడెన్షియల్ నిర్మాణం. రెండు పేర్లతో వన్ స్టిల్ పార్కింగ్ + 2 అంతస్తులకు రెసిడెన్షియల్ అనుమతి తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ గా నాలుగంతస్తులు నిర్మాణం చేపట్టారు. నేను నిర్మిస్తాను ఎవరు అడ్డుకుంటారో.. అడ్డుకోండి? అనే రీతిలో అన్ని తానే చేస్తున్నాడు. ఇక ఈ అక్రమ నిర్మాణదారుడికి ఎలాంటి జంకు, భయం, గౌరవం బిడియం లేకుండా నేను ఇంతే అనే రీతిలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నాడు. అంటే అధికారులకు అడిగింది ఇచ్చుకున్న, ఇక నాకేంటి భయం..? యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చు! అనే రీతిలో తన పని తాను చేసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నడు.. స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రహించాల్సి ఉంటుందని స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా మోడీ 11 ఏళ్ల పాలన దినోత్సవం

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 8 :**



తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం జాతీయ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రభుత్వం ప్రపంచంలో 16వ స్థానంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాల్గవ స్థానంలో నిలిపారని అన్నారు. ఆర్టికల్ 370,రామ మందిరం నిర్మాణము ఒక చుక్క రక్తం బొట్టు కూడా చిందించకుండా ఆమోదయోగ్యంగా కృషి చేశారని, దేశ రక్షణ వ్యవస్థను ప్రపంచంలోనే బలమైన శక్తిగా చీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శంకర్ నాయక్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ,కందుకూరి చలమయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చాంద్ పాషా, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, బొల్లు నరసింహ యాదవ్, మాలోతు రమేష్ నాయక్, జక్కుల వెంకటేష్, మేకల పాండు యాదవ్, పాముల రామచంద్రం, ఆకుల భాస్కర్, తాటికొండ నరసింహులు, ఆకుల శ్రీను, వాంకుడోత్ సాయి నాయక్, రాము నాయక్ ,సురేష్ నాయక్, కందుకూరి వేణు, నీలం మధు, మేకల గణేష్ ,కృష్ణ, వట్టిపల్లి కృష్ణ, నాగరాజు, దినేష్ రెడ్డి, నరేష్ గౌడ్, నరేందర్ నాయక్, రాము నాయక్, మోహన్ నాయక్, కరుణాకర్, పిడుగు బిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే జోన్ ఉపాధి అవకాశాలు

**జయభేరి, విశాఖపట్నం:**

దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనర ల్ మేనేజర్ గా సందీప్ మథుర్ నియమిం చారని,ఈ దక్షిణ కొస్తా రైల్వే జోన్ రావడం వల్ల మన రాష్ట్ర యువతకు మెరుగైన ఉపా ధి అవ కాశాలు వస్తాయని రాష్ట్రకో ఆపరే టివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరే షన్ చైర్మన్ విశాఖ జిల్లా తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి చెప్పారు. దక్షిణ కొస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం వల్ల స్థానిక అవ సరాలు తగినట్టు గా రైల్ తెప్పించు కోవచ్చు ఇక్కడ ఉన్న వ్యవసాయదారు లకు జోన్ ఏర్పాటు కావడం వల్ల వ్యవసాయ,మత్స్య ఉత్పత్తు లు రవాణా కు అద్భుత అవకాశాలు వస్తా యని తెలిపారు.దక్షిణ కొస్తా రైల్వే జోన్ ఏర్పాటు వల్ల డి అర్ ఎం వ్యవస్థలు ఏర్పడతాయి అని అన్నారు.త్వరలో దక్షిణ కొస్తా రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ వస్తోందని, విశాఖలో ఐటి కంపెనీ లు వస్తున్నాయని,త్వరలో విశాఖ కు మెట్రో వస్తోందని,విశాఖలో ఒక రీజినల్ రింగ్ వస్తుందని అన్నారు.



## నా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ

**జయభేరి, ఎల్బీనగర్ :**

కొత్తగా రాజకీయంలో ప్రవేశించే వారు ప్రముఖ నాయకుడు బండారు దత్తాత్రేయ జీవన శైలిని చూసి ఎంతో నేర్చుకోవాల్సిన ఉందని బండారు దత్తాత్రేయ నిర్వహించిన లైబ్రరీ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని గుర్తు చేశారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో అలాబలై ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రజలకత్తే నా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రచారం కమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ఠా, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**జయభేరి, ఘట్కేసర్ :**

శ్రీ గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. పోచారం మున్సిపల్ చౌదరిగూడ గ్రామంలో శ్రీ గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ఠా, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, చౌదరిగూడ మాజీ సర్పంచ్ రమాదేవి రాములు గౌడ్, పోచారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, భోజిరెడ్డి, నర్సింగ్ ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, ముదం ఈశ్వర్ యాదవ్, మంచాల క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ ఎల్లారెడ్డి కాలనీలో శ్రీ ఫిజియోథెరపీ క్లినిక్ ను ప్రారంభం

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




**జయభేరి, హయత్ నగర్ :**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ బొమ్మల గుడి ప్రాంతంలోని ఎల్లారెడ్డి కాలనీలో "SRI PHYSIOTHERAPY CLINIC" ని GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్లినిక్ యజమానులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శరీరంలో నరాలకు సంబంధించిన సమస్యకు, కొన్ని ఆరోగ్య సమస్యలకు ఫిజియోథెరపీ చాలా బాగా ఉపయోగపడుతుందని అదేవిధంగా బొమ్మలు గుడి ఈ ప్రాంతంలో దినదినాభివృద్ధి చెందుతున్న కాలనీలకు సమీపంగా ఉండే విధంగా క్లినిక్ ఏర్పాటు చేశారని, ఈ సదా అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లినిక్ యజమానులు డాక్టర్ పి.లక్ష్మి, డాక్టర్ శ్యామల, బీజేపీ నాయకులు సాయిలు గౌడ్, మోహన్ రెడ్డి, రంగారెడ్డి, వెంకటరమణ గౌడ్, నక్క రాజేష్, కిరణ్ కుమార్, సాయిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరికీ 25,00,000 ఇవ్వాలని మాల మహాడు డిమాండ్

- మెడగడ్డలో మునిగి పోయిన పిల్లల కుటుంబాలను పరామర్శించిన మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్



**జయభేరి, రేగొండ, జూన్ 08:**

మేడిగడ్డ ప్రాజెక్టు ఈతకు వెళ్లి ఏకంగా ఆరుగురు పిల్లలు మునిగి పోవడం జరిగింది. ముఖ్యంగా ఒకే ఇంట్లో పట్టి వెంకట స్వామి ఇద్దరు కొడుకులు మధుసూదన్ శివ మనోజ్, కర్నాల సాగర్ తొగరి తీపి స్తంభంపపసుల రక్షిత్ పసుల రాహుల్ బుల్లెడ్ల రామ్ చరణ్ కొర్లకుంట చనిపోవడం జరిగింది. ఈ విషాద సంఘటనల దగ్గరకు ఇంత వరకు ఈ రాజకీయ నాయకులు రాకపోవడం చాలా బాధాకరం ఈ సంఘటనను మాల మహానాడు రాష్ట్ర కమిటీ సందర్శించడం జరిగింది. చని పోయిన ప్రతి పిల్లవాడు మైనర్ కాబట్టి వాళ్ళకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు వర్తించవు కాబట్టి ప్రభుత్వం నుంచి ఒక్కరికి 25,00,000 ఇవ్వాలని మాల మహాడు డిమాండ్ చేస్తుంది. మంత్రి శ్రీధర్ బాబు దీనిపైన ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్ గ్రెసియ తొందరగా అందించాలని కోరుకోవడం జరుగుతుంది. ఈ సంఘటన పూర్తిగా పర్యవేక్షణ లోపం తోటే జరిగిందని భావిస్తూ పర్యవేక్షణ అధికారులను వెంటనే విడులనుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్య క్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కందుగుల రాజన్న, మాజీ జిల్లా అధ్యక్షులు పసుల అశోక్, కాళేశ్వర మాజీ డైరెక్టర్ రాష్ట్ర పులైట్ బ్యూరో నెంబర్ బండి రాజన్న, మండల నాయకులు బోడ బాపు తదితర మాల నాయకులు పాల్గొన్నారు.



## వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

జయభేరి, తుర్కపల్లి, జూన్ 8 :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ హౌసింగ్ పిడి విజయ్ సింగ్, హౌసింగ్ డిజి శ్రీరాములు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ స్వర్ణ, పంచాయితీ కార్యదర్శులు మధు, ధార మహేందర్, నాగరాజు ,చంద్రమౌళి, సాయికుమార్, వెంకటేష్, సందీప్ రెడ్డి, అల్తాఫ్, ముజీబ్, జ్యోతి, సుప్రజ, రోజా, కొండయ్య, బాలరాజు, సురేష్, నవీన్, కరోబార్ పలుగుల ప్రశాంతి పాల్గొన్నారు.

## కేతాలమ్మ మేడాలమ్మ సమేత మల్లన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- హాజరైన సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ



జయభేరి, షాద్ నగర్, జూన్ 08 :

కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో కేతాలమ్మ మేడాలమ్మ సమేత మల్లన్న దేవాలయం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ మరియు రెడ్డి సేవాసమితి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మె సత్యనారాయణ హాజరై పూజకార్యక్రమాల లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ అజయ్ నాయక్, మాజీ ఎంపిటిసి బాల్వంత్ రెడ్డి.ఉపసర్పంచ్ శ్రీరాములు యాదవ్,జంగయ్య యాదవ్, రమేష్ యాదవ్, మహేష్ యాదవ్ శ్రీను యాదవ్, గోపాల్ నాయక్ ఇంద్రసెనా రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ఎన్నెం రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,శివ చారి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహిత బాషా నాయక్ కు ఘన సన్మానం



జయభేరి, దేవరకొండ :

బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత లావుడియా భాష నాయక్ కు బీసీ సంఘము Dr. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. లావుడియా భాషా నాయక్ మాట్లాడుతూ.. నన్ను ఆదరించి అభిమానించి సన్మానం చేసిన Dr.శ్రీనివాస్ గౌడ్ కి మరియు మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## డాక్టరేట్ గడ్డం ఝాన్సీకి ఘణసన్మానం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో స్థానిక గ్రంథాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ విభాగంలో లిథియం అయాన్ పైన విశ్లేషణ చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ పి సతీష్ గైడ్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు గడ్డం ఝాన్సీడాక్టరెట్ అందుకున్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో ఈ ప్రతిభ సాధించిన గడ్డం ఝాన్సీ ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మా బీసీ జాతి ఆడపడుచు ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పొందారు మాకు చాలా గర్వకారణం అని కొనియాడారు. ఆమె ఆత్మ విశ్వాసమే ఆమె ఉన్నత స్థానానికి చేర్చిందని అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజానికి సంఘానికి సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతూ దేశానికి ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉస్మానియా యూనివర్సిటీ విసి రామచంద్రం పంగునురి లింగయ్య, పగిడిమర్రి సత్యమూర్తి, ఎం.డి రంజాన్ బేక్, పున్న వెంకటేష్ నేత, లౌడియా భాషా నాయక్, మాకం చంద్రమౌళి, ఎండి ఖాదర్ బాబా, సిగ శ్రీనివాస్, గడ్డం బిక్షమయ్య , లైబ్రరియన్ శారద , బీసీ సంక్షేమ సంఘం సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘోస్టు ఉద్యోగులపై దృష్టి పెట్టాలి

విశాఖపట్నం :

విశాఖ జీవీఎంసీలో కొంతమంది ఘోస్ట్ ఉద్యోగులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీనిపై అధికారులు దృష్టిసారించి ఉద్యోగానికి రాకున్నా జీతం తీసుకుంటున్నవారి సంగతి తేల్చాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. 68వ వార్డు పరిధిలో విశాఖ డెయిరీ వ్యర్థాలను వెనక్కి వదిలేస్తుండడంతో వ్యవసాయ భూములు నాశనం అవుతున్నందున ప్రత్యేకంగా డ్రెయిన్ నిర్మించాలని కోరారు.

# ప్రజలకథే నా ఆత్మకథ


జయభేరి, హైదరాబాద్ :

కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించే వారు ప్రముఖ నాయకుడు బండారు దత్తాత్రేయ జీవనశైలిని చూసి ఎంతో నేర్చుకోవలసి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బండారు దత్తాత్రేయ నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని గుర్తుచేశారు.

హైదరాబాద్ శిల్పకళా వేదికలో అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ "ప్రజలకథే నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు.

"హైదరాబాద్ గౌలిగూడ గల్లీ నుంచి హర్యానా గవర్నర్ వరకు సుదీర్ఘమైన ప్రయాణంలో దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులను అనుభవించారు. వారు ప్రజలతో సంబంధాలను ఏనాడూ కోల్పోలేదు. నాకు వారితో 40 సంవత్సరాల అనుబంధం ఉంది. దత్తాత్రేయ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దత్తాత్రేయని గౌరవించని నాయకులు తెలంగాణలో ఎవరూ లేరు. దత్తాత్రేయ స్ఫూర్తి మా ప్రభుత్వ నిర్ణయాల్లో ఉంటుంది.





రాజకీయంగా భిన్న మార్గంలో ప్రయాణం చేస్తున్నప్పటికీ వ్యక్తిగత సంబంధాల విషయంలో దాచిపెట్టాలన్న ప్రయత్నం చేయడం లేదు. దత్తాత్రేయని చూసి ఎంతో నేర్చుకోవాలి. ప్రజలతో సంబంధాలు కలిగి ఉండటంలో దత్తాత్రేయ అజాతశత్రువు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి జాతీయ రాజకీయాల్లో పదవుల్లో ఉన్నా లేకున్నా వారి గౌరవం ఎప్పుడూ తగ్గలేదు. అలాగే దత్తాత్రేయని కూడా అదే తీరుగా గౌరవిస్తారు. బీజేపీ నాయకుడిగా కన్నా దత్తాత్రేయని ఒక మర్యాద కలిగిన నాయకుడిగా అందరూ ఆయనను గౌరవిస్తారు. జంట నగరాల ప్రజలకు ఏ బాధ ఉన్న వినడానికి ఇద్దరు నాయకుల పేర్లు వినిపిస్తాయి.

ఖైరతాబాద్ పి. జనార్ధన్ రెడ్డి, బండారు దత్తాత్రేయ. జంట నగరాల నాయకులు ఈ నేతలను గమనించాలి. దత్తాత్రేయతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితోనూ సన్నిహిత సంబంధాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా కిషన్ రెడ్డిని అప్పుడప్పుడు ప్రశ్నిస్తూనే వారితో ఉన్న సాన్నిహిత్యంతో తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మరెందరో ప్రముఖులు పాల్గొన్నారు.

# అక్రమ సెల్లార్.. పర్మిషన్లు నిల్..

- రెసిడెన్షియల్ అనుమతులతో అక్రమ కమర్షియల్ భవన నిర్మాణం
- ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులనే సందేహం..!
- దిల్ సుఖ్ నగర్ ట్రాఫిక్ రద్దీ ప్రదేశంలో భారీ అక్రమ నిర్మాణం
- సెల్లార్ తొవ్వుతుంటే గల్లాలు నింపుకుంటున్నారా..!?
- ఫైర్ సేఫ్టీ నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతులతో భారీ కమర్షియల్ నిర్మాణం
- జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి..




జయభేరి, హైదరాబాద్ :

అనుమతులు లేకున్నా.. తమకు నచ్చినట్టుగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నరు. అక్రమ నిర్మాణాలు చేపట్టడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..? అడ్డగోలుగా లంచాలు మింగుతూ.. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ అనుకోని ప్రమాదాలకు కారణమవుతూ.. అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్న అవినీతి అధికారుల బాగోతాలు పుంకాల పుంకాలుగా ఆధారాలతో సహా వెలుగులోకి తీసుకుని వస్తున్న ఇలాంటి అధికారులపై చర్యలు మాత్రం నామమాత్రంగా కూడా ఉండటం లేదు... ఇక వివరాల్లోకి వెళితే... దిల్ సుఖ్ నగర్, గడ్డి అన్నారం గ్రామం సర్వేనంబర్ 9, ఫ్లాట్ నెంబర్ 29, యూనిట్ నెంబర్ 31, 1) ఫైల్ నెంబర్ 011514/GHMC/5672/CHR/2023 BP. 2) పర్మిట్ నెంబర్ : 5615/GHMC/CHR/2024 BP.

దిల్ సుఖ్ నగర్ విజయవాడ హైవే ప్రధాన రహదారి అనుకొని అక్రమ భారీ కమర్షియల్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణం ఫైర్




సేఫ్టీ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఎలాంటి సెట్ బాక్స్ లేకుండా.. చుట్టుపక్కల ఖాళీ స్థలం వదలకుండా.. రోడ్డు వైపు పార్కింగ్ స్థలం కూడా వదలకుండా.. రోడ్డును అనుకోని నిర్మాణం చేపడుతున్నారు. భవిష్యత్తులో ఏమన్నా అగ్ని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు.? అసలు దిల్ సుఖ్ నగర్ అత్యంత రద్దీ ప్రాంతం. ఒకవేళ ఈ నిర్మాణం ప్రారంభించబడితే పూర్తిగా రోడ్డు మూసుకుపోయి.. ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.. ఈ నిర్మాణానికి ఎదురుగా ఎల్బీనగర్ వెళ్లే ప్రధాన బస్టాండ్ కూడా ఉంటుంది. దిల్ సుఖ్ నగర్ ప్రాంతంలో జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ లోకి రావడం గవనార్థం. చార్మినార్ జోన్ అంటే ఇక్కడ ప్రభుత్వ నిబంధనలు మున్సిపల్ నిబంధనలు ఏమీ వర్తించవు. ఎందుకో ఉన్నతాధికారులకే తెలియదు. రాత్రి వేళల్లో అక్రమ నిర్మాణాలు వాటికి టాక్స్ లు ఉండవు అసలు టాక్స్ లు కట్టే వారే ఉండరు. అధికారులు మాత్రం ప్రభుత్వానికి వచ్చే పన్నులు తమ జేబులు నింపుకుంటూ కోట్లకు పడగలెత్తి ఏళ్ల తరబడి ఒకటే సీటును అతుక్కొని ఎంజాయ్ చేయడం పరిపాటిగా మారిపోయింది. అసలు నిబంధనలు ఎందుకు ఉన్నాయి? ఈ అక్రమ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి. ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకొని ఇలాంటి అక్రమాలు నిర్మాణాలు అడ్డుకొని అక్రమ నిర్మాణదారుడు పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి పదుల సంఖ్యలో స్థానికులు.. సామాజిక కార్యకర్తలు రాతపూర్వకంగా ఫిర్యాదులు కింద స్థాయి నుండి జోనల్ కమిషనర్ స్థాయి వరకు ఇచ్చి ఉన్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని నివారించే బాధ్యత ఫీల్డ్ లెవల్ ఆఫీసర్ టిపిఎస్ అధికారి ఉన్నతాధికారికి అప్పగించారని మాకు ఉన్న సమాచారం. ఇదే అదునుగా టిపిఎస్ అధికారి సదరు అక్రమ నిర్మాణాదారులతో చేతులు కలిపి లక్షల్లో ముడుపులు తీసుకుని.. రాతపూర్వకంగా రాసి ఇచ్చిన ఫిర్యాదులను తొక్కిపెట్టి వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారి ఏసిపిని ప్రశ్నిస్తే టిపిఎస్ నోటీసులు ఇచ్చాడు యాక్షన్ తీసుకుంటామని తెలియజేశాడు. కానీ టిపిఎస్ ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. పూర్తిగా అక్రమ నిర్మాణదారునికి సపోర్ట్ చేస్తూ ఉన్నదా అధికారుల కళ్ళల్లో మట్టి కొట్టి మభ్యపెట్టి తెరచాటున అవినీతికి పాల్పడుతున్నాడని ఈ అక్రమ కట్టడంపై ఉన్నత స్థాయి అధికారులు ఇన్విస్టిగేషన్ చేస్తే బహిర్గతం అవుతుంది. అసలు అక్రమ పద్ధతిలో కమర్షియల్ స్థలంలో రెసిడెన్షియల్ నిర్మాణం అనుమతులు ఇటీవల ఏసీబీకి చిక్కిన టౌన్ ప్లానింగ్ అధికారి ఏసిపి విట్టల్ ఎలా ఇచ్చాడు. స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రహించాల్సి ఉంటుందని స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# 51 రోజులుగా పాఠశాల ఎదుట దీక్ష

- పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం
- స్పందించని ప్రజా ప్రతినిధులు-అధికారులు

జయభేరి, మండపేట:

ఆమె ఒక సోషల్ వర్కర్ గ్రామంలో ఏ సమస్యలున్నా పరిష్కరించడానికి ముందుంటారు. ఆమె వల్లూరి శ్రీవాణి, సోషల్ వర్కర్,కేశవరం గ్రామం.

శ్రీవాణి తన స్వార్ధం కోసం,ప్రభుత్వ పథకాల కోసం నిరహారదీక్ష చేపట్టలేదు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట రూరల్ మండలం మేజర్ గ్రామ పంచాయితీ ఐన కేశవరం గ్రామంలో 8.62 ఎకరాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చుట్టూ రక్షణ గోడ (ప్రహరీ) గోడను నిర్మించాలనీ గత 51 రోజులుగా ఒంటరిగా రిలే నిరహార దీక్ష చేపట్టారు.

ప్రతీ రోజూ ఉదయం నుంచీ సాయంత్రం వరకూ సత్యాగ్రహం గాంధీ మార్గంలో చేపట్టడం విశేషం. శ్రీవాణి తన స్వార్ధం కోసం,ప్రభుత్వ పథకాల కోసం నిరహారదీక్ష చేపట్టలేదు. ఎన్నికల ముందు శాసనసభ్యుడు చేసిన హామీ అమలు చేయాలనీ తాను గత 51 రోజులుగా ఈ దీక్ష చేపట్టాననీ సోషల్ వర్కర్ వల్లూరి శ్రీవాణి పేర్కొన్నారు.



## మంత్రివర్గంలో స్థానం కల్పించక పోవడం అవమానించడం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ నియోజవర్గం కొండమల్లేపల్లి పోలీసులు సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంజారా సినీ హీరో కోర్ర చందు నాయక్ రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడికి బయలుదేరిన విషయం తెలుసుకున్న పోలీసులు చందు నాయక్ ని అడ్డగించి అరెస్ట్ చేసి మల్లేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎన్ని అరెస్టులు చేయించిన మా ఉద్యమం కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగదు అని అన్నారు రానున్న కాలంలో లంబాడాల భవిష్యత్తు కార్యచరణ ప్రకటించి కాంగ్రెస్ పార్టీని లంబడ సామాజిక వర్గం బహిష్కరించే విధంగా అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన లంబాడ ప్రజలను చైతన్యపరిచి రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒక సీటు కూడా గెలవనీయకుండా గ్రామస్థాయిలో అడ్డుకుంటామని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోర్ర చందు నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తేల్చి చెప్పిన తెలంగాణ హైకోర్టు..!

- అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు...!



జయభేరి, హైదరాబాద్ :

అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చునని హైకోర్టు తీర్పు చెప్పింది.ఆపరిచితుడి నుంచి దారినపోయే దానయ్య వరకు ఎవరైనా ఒకరు ఫిర్యాదు చేయవచ్చునని తేల్చి చెప్పింది. అక్రమ నిర్మాణాల బాధితుడే ఫిర్యాదు చేయాలని ఏమీ లేదని స్పష్టంచేసింది. బయట వ్యక్తి అంటే నేరుగా బాధితుడు కాని వ్యక్తి ఫిర్యాదు చేశాక అధికారుల నుంచి స్పందన లేకపోతే హైకోర్టును ఆశ్రయించవచ్చునని చెప్పింది. ఈ మేరకు జస్టిస్ టీ వినోద్‌కుమార్ ఇటీవల తీర్పు వెలువరించారు. హైదరాబాద్, బేగంపేట బీఎస్ మక్తాలో 400 చదరపు గజాల్లో అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ చేగూరి అనిత ఆండాళ్లు పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్, ఆమె కొడుకు 200 గజాల చొప్పున స్థలాలను కొనుగోలు చేసి విడివిడిగా రెండంతస్థుల నిర్మాణాలకు అనుమతి తీసుకుని ఆ తర్వాత 400 చదరపు గజాల్లో గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి 4 అంతస్థుల నిర్మాణాలకు అనుమతులను సవరించారని న్యాయవాది చెప్పారు. భవన పటిష్టత, వాస్తు వంటి పేరుతో అయిదో అంతస్థు నిర్మించారని వివరించారు. ఆపై క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆ ప్రాంతానికి సంబంధం లేని, బాధితుడు కాని నరేందర్ అనే వ్యక్తి పిటిషన్ వేస్తే హైకోర్టు గతంలో ఉత్తర్వులు ఇచ్చిందని, వాటిని రద్దు చేయాలని కోరారు. వాదప్రతివాదనలు విన్న తర్వాత.. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయడానికి బాధితుడై ఉండకర్లేదని, ఎవరైనా సంబంధంలేని వ్యక్తి కూడా ఫిర్యాదు చేయవచ్చునని న్యాయస్థానం వెల్లడించింది. పిటిషనర్ చేసుకున్న క్రమబద్ధీకరణ దరఖాస్తుపై ప్రవీణ్‌కుమార్ కేసులో ఇదే హైకోర్టు వెలువరించిన తీర్పులోని మార్గదర్శకాల మేరకు వ్యవహరించాలని జీహెచ్ ఎంసీని ఆదేశించింది. పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.



## బాలయ్య బర్త్‌డే కానుకలు

ఓ వైపు వరుస విజయాలు.. మరోవైపు జాతీయ పురస్కారాలు.. బాలకృష్ణకు ప్రస్తుతం మహర్దశ నడుస్తున్నది. ఆయన రానున్న సినిమా 'అఖండ 2: తాండవం'పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయంటే, విడుదలైన తొలివారంలోనే బ్రేక్ ఈవెన్ అయినా ఆశ్చర్యపడక్కర్లేదు. బాలకృష్ణ కెరీర్‌లో తొలి పానిండియా సినిమాగా 'అఖండ 2: తాండవం' రానుంది. రేపు బాలయ్య పుట్టిన రోజు సందర్భంగా 'అఖండ 2: తాండవం' టీజర్ నేడు విడుదల కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓ పోస్టర్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. నంది, ఢమరుకంతో కూడిన త్రిశూలాన్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా సెప్టెంబర్ 25న దసరా కానుకగా విడుదల కానుంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అలాగే బాలకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన 111వ చిత్రానికి సంబంధించిన ప్రకటన కూడా వచ్చేసింది. బాలయ్యతో బ్లాక్‌బస్టర్ 'వీరసింహారెడ్డి'ని తెరకెక్కించిన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వెంకట్ సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. ఉగ్రసింహాన్ని, ఓ లోహ కవచాన్నీ పోస్టర్‌లో చూపిస్తూ మాస్ మెచ్చేలా పోస్టర్‌ని డిజైన్ చేశారు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఎపిక్ స్టోరీగా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా.

## ఎల్లమ్మ జాతరకు రంగం సిద్ధం



షూటింగ్ ఇంకా మొదలుకాలేదు. నటీనటులెవరో పూర్తిగా ఖరారు కాలేదు. హీరో నితిన్ అంటున్నారు. హీరోయిన్‌గా కీర్తి సురేశ్ ఖారారైందంటున్నారు. అధికారికంగా మాత్రం ఇప్పటివరకూ ఏ ప్రకటనా రాలేదు. కానీ.. 'ఎల్లమ్మ' సినిమాపై అంచనాలు మాత్రం ఆకాశంలో ఉన్నాయి. వేణు యల్దెండి దర్శకత్వం వహించనున్న ఈ సినిమా షూటింగ్ త్వరలో మొదలు కానుంది. నిర్మాత దిల్‌రాజు 'బలగం' సినిమాకోసం వేణుకు లిమిటెడ్ బడ్జెట్ మాత్రమే ప్రొవైడ్ చేశారు. కానీ 'ఎల్లమ్మ'కు మాత్రం అన్ లిమిటెడ్ బడ్జెట్ అంటున్నారట. ఆ కథను దిల్ రాజు అంత నమ్మారన్నమాట. రంగస్థల కళాకారుల నేపథ్యంలో ఓ గ్రామదేవత చుట్టూ ఈ కథ నడుస్తుందని సమాచారం. దర్శకుడు బలగం వేణు.. ఈ సినిమా విషయంలో పగడ్బందీగా వ్యవహరిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్.

తన కథ, కథనాలు ఏ మాత్రం బయటకు పొక్కకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారట బలగం వేణు. షూటింగ్ మొదలయ్యాక లొకేషన్‌లో సెల్ ఫోన్లు కూడా ఉండటానికి వీల్లేదని తన టీమ్‌కు హుకుం జారీ చేశారట. స్క్రిప్ట్ విషయంలో వేణు చాలా సంతృప్తితో ఉన్నారని, త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టబోతున్నారని సమాచారం. ఇదిలావుంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో హీరో నితిన్ 'ఎల్లమ్మ' గురించి మాట్లాడారు ' ఎంత ఎఫర్ట్ పెడితే అంత పేరు తెచ్చిపెట్టే కథ 'ఎల్లమ్మ'. ఇందులో హీరోగానో, స్టార్‌గానో కాక ఒక నటుడిగా పనిచేస్తున్నా.' అని చెప్పారు. ఈ చిత్రానికి సాయిమాధవ్ బుర్రా సంభాషణలు రాస్తున్న విషయం తెలిసిందే. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తెలియాల్సివుంది.



## క్లాసికల్ డ్యాన్సర్.. కరాటేలో బ్లాక్ బెల్ట్..

16 ఏళ్ల వయసులోనే మోడలింగ్ లో కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత సినిమాల్లోకి కూడా అడుగు పెట్టింది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషా చిత్రాల్లో నటించింది. తన అందం, అభినయంతో తిరుగులేని హీరోయిన్ గా క్రేజ్ సొంతం చేసుకుంది. అన్నట్లు ఈ ముద్దుగుమ్మ క్లాసికల్ డ్యాన్సర్. భరతనాట్యంలో శిక్షణ పొందింది. అలాగే కరాటేలో బ్లాక్ బెల్ట్ ఛాంపియన్ కూడా. ప్రస్తుతం ఈ స్టార్ హీరోయిన్ వయసు 49 ఏళ్లు. అయినా అదే అందం, క్రేజ్. ఈ బ్యూటీకి నేటికీ డిమాండ్ ఉంది. ఫిట్‌నెస్ పరంగా ఆమె అందరికీ రోల్ మోడల్. ఇక ఎప్పటి నుంచో సినిమాలు చేస్తోన్న ఈ మంగళూరు బ్యూటీకి వేలాది కోట్ల ఆస్తులున్నాయి. ఇప్పటికీ నటిగా ఓ వెలుగు వెలుగుతోన్న ఈ సొగసరి ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు శిల్పా శెట్టి. ఆదివారం (జూన్ 08) ఆమె పుట్టిన రోజు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఈ బ్యూటీకి బర్త్ డే విషెస్ చెబుతున్నారు.

తన పుట్టిన రోజును పురస్కరించుకుని శిల్పా శెట్టి తన ఇన్ స్టా గ్రామ్ ఖాతాలో ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేసింది. చిన్నప్పటి నుంచి స్టార్ హీరోయిన్ గా తాను ఎదిగిన తీరును మరోసారి గుర్తుచేసుకుంది. ఈ సందర్భంగా వివిధ సందర్భాల్లో దిగిన ఫొటోలను అందరితో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి. వీటిని చూసి నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. శిల్పా శెట్టికి బర్త్ డే విషెస్ చెబుతున్నారు. శిల్పా శెట్టి బాలీవుడ్‌లో అనేక సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. తెలుగులోనూ సాహస వీరుడు సాగర కన్య, ఆజాద్,వీడెవడండి బాబూ తదితర సినిమాల్లో నటించింది. ఇప్పుడు ఆమె ధ్రువ సర్జా 'కెడి' సినిమాలో సత్యవతి పాత్రను పోషిస్తోంది. శిల్పా శెట్టి పుట్టినరోజు సందర్భంగా, 'కెడి' చిత్ర బృందం సోషల్ మీడియాలో ఒక వీడియోను షేర్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపింది. అభిమానులు ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శిల్పా శెట్టికి ఇప్పుడు సుమారు 49 సంవత్సరాలు. అందం, ఫిట్‌నెస్ విషయంలో కుర్ర హీరోయిన్లకు పోటీ ఇస్తోందీ అందాల తార.



## పైకిమాత్రమే సాఫ్ట్.. లోపలున్న మాస్..

భాగ్యశ్రీ బోర్సే కి క్యూట్‌గా కనిపించడం ఇష్టమా? రఫ్ అండ్ టఫ్‌గా యాక్షన్ ఎపిసోడ్స్ చేయడం ఇష్టమా? స్టైలిష్‌గా స్టార్ హోటల్స్ లో తినడం ఇష్టమా? లేకుంటే స్ట్రీట్ సైడ్ ఫుడ్‌ని వేడివేడిగా లాగించేయడం ఇష్టమా? నయా సెన్సేషన్ బాగ్యశ్రీ గురించి బోలెడన్ని విషయాలు మాట్లాడుకుందాం.. పదండి...

హిట్టూ,ఫ్లాపులను పట్టించుకుంటూ కూర్చుంటే, కెరీర్ బండి కదలాలి కదా అని ఫిలాసఫీ చెబుతున్నారు భాగ్యశ్రీ. వినేవాళ్లకి ఫిలాసఫీలాగా అనిపించినా... ఈ సారి ఎలాగైనా క్లిక్ అయి చూపించాలనే పట్టుదల కనిపిస్తోంది ఆమె నియర్ అండ్ డియర్స్ కి. జులై నాలుగున విడుదలవుతోంది కింగ్‌డమ్. ఈ సినిమాలో భాగ్యశ్రీ రొమాంటిక్ రోల్‌లో కనిపిస్తున్నారనే టాక్ మొదలైంది. అయితే, జస్ట్ ఒక సాంగ్ చూసిన వాళ్లు అలాగే అనుకుంటారని, సినిమా చూశాక తన రోల్ గురించి అందరూ మాట్లాడుకుంటారని అంటున్నారు భాగ్యశ్రీ. యాక్షన్ ఎపిసోడ్స్ తో రఫ్ఫాడించేయడానికి రెడీ అయినట్టు తెలిపారు. రోజుకో ఆఫర్ వస్తోందట భాగ్యశ్రీకి. అయినా ఆచీ తూచీ, కెరీర్ కి ప్లస్ అవుతుందనుకుంటేనో, జనాలకు కనెక్ట్ అవుతుందనుకుటేనో మాత్రమే డాటెడ్ లైన్స్ మీద సైన్ చేస్తున్నారట ఈ బ్యూటీ. రోజురోజుకీ పక్కా హైదరాబాదీగా మారిపోతున్నట్టు చెబుతున్నారు భాగ్యశ్రీ. కెరీర్ స్టార్టింగ్‌లో బాలీవుడ్‌లో మూవీస్ చేసిన ఈ బ్యూటీ, ప్రస్తుతం కాన్‌సెన్‌ట్రేషన్ మొత్తం టాలీవుడ్ మీదే అంటున్నారు. బేగం బజార్ పానీపూరీలకూ, చికెన్ బిర్యానీలకూ అలవాటు పడిపోయానని అంటున్నారు సిల్వర్ స్క్రీన్ నయా దివా.

## అట్టహాసంగా అఖిల్ జైనబ్ వెడ్డింగ్ రిసెప్షన్..



నాగార్జున రెండో తనయుడు అఖిల్ వివాహం జైనబ్‌తో జూన్ 6న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. నాగార్జున నివాసంలో ప్రైవేట్ వేడుకగా వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సినీతారలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫోటోస్, వీడియో సోషల్ మీడియాలోతెగ హల్‌చల్ చేస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమలో ఉన్న వీరిద్దరు పెద్దలని ఒప్పించి గతేడాది నవంబర్ లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఇక జూన్ 6న వివాహం చేసుకోగా, జూన్ 8న అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఘనంగా అఖిల్, జైనబ్ ల వెడ్డింగ్ రిసెప్షన్ నిర్వహించారు.

ఈ వెడ్డింగ్ రిసెప్షన్ కి సినీ, రాజకీయ ప్రముఖులు తరలి వచ్చారు. ముఖ్యంగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యామిలీ అఖిల్ వెడ్డింగ్ రిసెప్షన్ లో సందడి చేసింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో నూతన జంటతో పాటు నాగార్జున వియ్యంకుడి ఫ్యామిలీ కూడా కలిసి ఫోటో దిగారు. అదే విధంగా అక్కినేని ఫ్యామిలీ మొత్తం గ్రూప్ ఫోటో దిగింది. గ్రూప్ ఫోటోలో అఖిల్, నాగార్జున, అమల, నాగ చైతన్య, శోభిత, నాగార్జున సోదరుడు వెంకట్ ఫ్యామిలీ, సోదరు నాగ సుశీల, సుశాంత్, సుప్రియ, సుమంత్ ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ పిక్ చూడముచ్చటగా ఉంది.

వెడ్డింగ్ రిసెప్షన్ లో అఖిల్ వెస్ట్రన్ స్టైల్ లో వైట్ సూట్ ధరించి స్టైలిష్‌గా కనిపించాడు. ఇక జైనబ్ క్రీమ్ కలర్ లాంగ్ గౌన్ ధరించి మెరిసిపోయింది. తమిళ హీరో సూర్య, డైరెక్టర్ వెంకీ అట్లూరితో కలసి అఖిల్ వెడ్డింగ్ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కూడా హజరయ్యారు. రాకింగ్ స్టార్ యష్ కూడా సందడి చేశారు. నాచురల్ స్టార్ నాని తన వైఫ్ తో ఈ రిసెప్షన్‌కి హాజరై సందడి చేశారు. హీరో నిఖిల్ తన భార్య, బిడ్డతో కలిసి రాగా, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన కూడా వేడుకలో సందడి చేశారు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, నమ్రత దంపతులతో పాటు సితార కూడా ఈ వేడుకకు హాజరై నూతన దంపతులకు విషెస్ తెలిపారు. డైరెక్టర్ సుకుమార్. సతీసమేతంగా వేడుకకి హాజరయ్యారు. డైరెక్టర్ బుచ్చిబాబు కూడా ఈ వేడుకకి వచ్చి నూతన దంపతులకి శుభాకాంక్షలు అందించారు. సుధీర్ బాబు, అల్లరి నరేష్‌తో పాటు పలువురు ప్రముఖులు కూడా వేడుకలో సందడి చేశారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com